

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 332 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 29, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# రసవత్తరంగా పోరు.. రాటుతేలుతుంది !

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**


ఒకే ఒక్క ఉప ఎన్నికల కోసం రాష్ట్ర మంత్రులంతా కుస్తీ పడుతున్నారని డాక్టర్ బరిగెల శివ వ్యతిరేకించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రచార వేగాన్ని పెంచాయని నిజాయితీని ప్రచారం చేయకుండా అసత్యాలను ప్రచారిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలకు చెందిన పరిపాలనను పక్కనపెట్టి మంత్రులంతా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం విలువైన సమయాన్ని కేటాయిస్తూ ఎన్నికల ప్రచారాల్లో కాలం గడుపుతున్నారని దానివల్ల ప్రజా పాలనకు తీవ్రమైన ఆటంకాలు కలిగే ఆస్కారం ఉందన్నారు. అన్ని పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారాలు చేస్తూ ఎక్కువ శాతం అభివృద్ధి అనే పదాన్ని ఉపయోగిస్తూ మళ్లీ అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని తీవ్రంగా వ్యతిరేకించారు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలకు డబ్బులు ఆశ చూపకుండా గెలవగలరా అంటూ సవాల్ విసిరారు. ఎన్నికలు అనగానే ప్రజలను ప్రలోభ పెడుతూ గట్టెక్కడం రాజకీయ దుర్భివృద్ధిగా మారిపోయిందని ప్రస్తుతం జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఎన్నికల్లో గెలుపొందుతూ ఆయా రాజకీయ పార్టీలు వాళ్ళ

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




భారత రాజ్యాంగ రక్షణ అంటే ఇదేనా

ఉప ఎన్నికల ప్రచారం ఊపందుకుంది

గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల ప్రచారాలు

అధికార పార్టీ మంత్రులు విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారు

ఒక్క నియోజకవర్గ ఎన్నికల్లో ప్రభుత్వమంతా తిష్ట వేసి కూర్చుంది

రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి ఉప ఎన్నికల పోరులో మునిగితేలుతున్నారు

రాష్ట్రమంతా జరిగిన అభివృద్ధి ఏంటో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చెప్పండి

డబ్బు ప్రలోభాలు పెట్టకుండా ఎన్నికల నిర్వహించగలరా

అసత్య ప్రచారాలను జూబ్లీహిల్స్ ప్రజలారా నమ్మకండి : డాక్టర్ బరిగెల శివ

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గ నిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం

- మిగతా 2లో..

## లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం

మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

2




## జంతు శాస్త్రంలో జలగ



6

- హాస్టల్ డైరెక్టర్‌గా అవినీతికి పాల్పడ్డాడు
- విద్యార్థుల వినతి పత్రంపై అధికారుల చర్యలు ఎక్కడ
- ఇస్త్రారి అసాంఘిక కార్యక్రమాల్లో అధికారుల హస్తం ఉందా !
- అందరిపై కమిటీలు వేస్తూ చర్యలు చేపడుతున్న
- అధికారులు ఇస్తారని ఎందుకు ఉపేక్షిస్తున్నారు
- ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ అధికారులపై తప్పుడు
- విష ప్రచారాలు చేస్తున్న ఇస్త్రారి
- హాస్టల్ డైరెక్టర్‌గా ఉంటూ విద్యార్థులపై అక్రమ కేసులు బనాయింపజేసాడు
- పలు క్రిమినల్ చీటింగ్ కేసులలో ప్రధాన
- నిందితుడిగా ఉన్న ఇస్త్రారి
- మహిళను వేధించి జైలుకు వెళ్లొచ్చిన ఇస్త్రారి
- ఇస్త్రారి అవినీతిపై వేయబడ్డ కమిటీ నివేదికను ఎందుకు మాయం చేశారు
- ఇస్త్రారిని పెంచి పోషిస్తున్నది ఉన్నత అధికారులేనని విమర్శలు వస్తున్నాయి : డాక్టర్ బరిగెల శివ

## సొంత జిల్లాకు అన్యాయం చేస్తున్న రేవంత్

పాలమూరు-రంగారెడ్డి పై నిర్లక్ష్యం

జిల్లా ప్రజలు రేంవత్‌ను క్షమించరు

ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు

జాగృతి జనంబాటలో కవిత డిమాండ్

4



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రసవత్తర పోరు రాటుతేలుతుంది

మొదటి పేజీ తరువాయి

బలాలను బలపరుచుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు.బీఆర్ఎస్ పార్టీ సానుభూతితో ఎన్నికల్లో ముందుకు సాగుతుండగా కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో ఎలాగైనా గెలవాలని ఇటు అధికారులను అట నాయకులందరినీ ఏకపక్షంగా ఐక్యపరచి జూబ్లీహిల్స్ ఎన్నికల కొరకు ఉపయోగించుకుంటున్నారని రాష్ట్రమంతా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి లాంటి నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారాలకు వెళ్లడం గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుండడం రాజకీయవేడిని ఉప ఎన్నికల వేడిని మరింత పెంచిందన్నారు.రాష్ట్రమంతా ఎక్కడ పని చేయలేని మంత్రులందరూ చిన్న నియోజకవర్గమైన జూబ్లీహిల్స్ ఎన్నికల కొరకు ప్రచారకసరత్తులు చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజలను ఓట్లు అడగాలంటే నిజాయితీ కావాలని రాష్ట్రవ్యాప్తంగా ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలియజేసి సామరస్యతను పాటిస్తూ ఓట్లు అడగాలి గాని బలవంతపు ప్రచారాలను, బలవంత ప్రలోభాలను బలవంతపు అధికార ఒత్తిళ్లు చేస్తూ ఎన్నికల ప్రచారాలు చేస్తుండడం విమర్శనాత్మకమన్నారు.ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్స్ అంటూ మంత్రులలంతా డివిజన్లను పంచుకొని ప్రచారం చేయడం విచిత్రంగా ఉందన్నారు.వాస్తవానికి జూబ్లీహిల్స్ ఎన్నికల గెలుపు రాజకీయ పార్టీలపై ఏమాత్రం ప్రభావం చూపకూడదని స్పష్టంగా తెలుస్తున్నప్పటికిని అధికార బలం ఒకవైపు సానుభూతి బలం మరోవైపు ప్రజలను ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుందన్నారు.మంత్రులు రాష్ట్రమంతా నిజాయితీతో పనిచేసి ఉండి ఉంటే ఎన్నికల్లో ఎలాంటి ప్రచారాలు చేయాల్సిన అవసరమే ఉండకపోయేదన్నారు. రాష్ట్రమంతా అభివృద్ధి జరిగినట్లు ఎక్కడ కనిపించట్లేకపోయినందునే జూబ్లీహిల్స్ ఎన్నికలకు రాష్ట్రమంతా నాయకులు పెద్ద ఎత్తున కదిలి వచ్చారన్నారు.ఒకరకంగా చెప్పాలంటే రాష్ట్రంలోని ప్రధాన నాయకులు రాష్ట్రంలోని మంత్రులు అధికారులు అంతా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిష్ట వేసి ప్రచారాలు చేస్తున్నారన్నారు.ఒకవైపు సోషల్ మీడియాలో అధికార పార్టీకి చెందిన నేతలు జూబ్లీహిల్స్ ప్రాంతంలోని ధనవంతులను పార్టీ ఫండ్స్ చెల్లించండి అంటూ అక్రమవస్తులకు పాల్పడుతున్నారని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికల ప్రభావం ఎడదారితీస్తుందో తెలియదు గానీ మంత్రుల బృందం మాత్రం పరిపాలన పూర్తిగా పక్కన పెట్టినట్టుగా స్పష్టంగా కనిపిస్తుందన్నారు.రాష్ట్ర ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పక్కనపెట్టి ఒక్క ఉప ఎన్నికల కోసం మొత్తం మంత్రులు దిగడం చూస్తే ఈ ప్రభుత్వం కాదు ప్రచార కమిటీల అనిపిస్తుందన్నారు.ప్రజలు అడుగుతున్న సమస్యల పట్ల మంత్రులంతా నివ్వెర పోతున్నారని వాపోయారు.రోడ్లు గుంతలతో ఉన్నాయని ఆసుపత్రులలో డాక్టర్లు లేరని పాఠశాలలో టీచర్లు కరువయ్యారని ఒకవైపు ప్రజల విమర్శిస్తుంటే మంత్రులు మాత్రం మైకులు మోటార్ బైకుల ర్యాలీలో బిజీ బిజీగా ఉన్నారని గుర్తు చేశారు.ఒక్క సీటు గెలవడం కోసం దేశాన్ని అంతా గెలిచినట్టుగా రాష్ట్ర పాలనను ఎవరు చూసుకోవాలంటూ తీవ్రంగా హెచ్చరించారు.ప్రజల మాటల్లో చెప్పాలంటే ఒక్క ఉప ఎన్నికల కోసం మొత్తం క్యాబినెట్ దిగివచ్చి ఎన్నికల్లో సమయం గడుపుతున్నారని ప్రజల విమర్శలను తెలియజేశారు.సానుభూతిని ఓడించాలంటే అధికార పార్టీ అన్ని విధాలుగా బల ప్రయోగాలను ఉపయోగించాల్సి వస్తుందని దానితోపాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడమే కాకుండా అధికార బలం వైపు మొగ్గు చూపకపోతే రానున్న కాలంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని పరోక్ష ప్రచారాలను చేస్తూ జూబ్లీహిల్స్ వాసులను ఇబ్బంది పెడుతున్నట్లుగా ఉందన్నారు.జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తే ఇప్పటికీ ఎప్పుడు జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కావలసిన నిధులన్నీ కేటాయించేవారని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇటు క్యాండిడేట్ ను నియమించడంలో ఆలస్యం చేయడం ప్రచారంలో నాయకులు ఒకరినొకరు విమర్శించుకోవడం చూస్తుంటే బిజెపి పార్టీ ఇటు బీఆర్ఎస్కు గాని రహస్యంగా కాంగ్రెస్ పార్టీకి సహకరించే ఆస్కారం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పార్టీలన్నీ వేరైనప్పటికిని అంతర్గతంగా ఒకరికొకరు సహకరించుకోవడం షరా మామూలు లాంటిదేనని అలాంటిది బీఆర్ఎస్ పార్టీ మహిళా సానుభూతిని ఎదిరించి ఎదుర్కోవాలంటే మిగతా పార్టీల సహకారం తప్పదని ఎట్టి పరిస్థితుల్లో నైనా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం కోసం రాష్ట్ర పాలననే తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఊహించని సిగ్గుకరమన్నారు.నాయకుల ప్రచారం ఏమో గాని అధికారులంతా జూబ్లీహిల్స్ చుట్టూ తిరుగుతుండడం విచిత్రంగా ఉందన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుతామంటూ మంత్రులుగా ప్రమాణం చేసిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికలు అయిపోయాక రాజ్యాంగాన్ని కాపాడమేమో గాని ప్రజలకు సేవల చేసిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని తీవ్రంగా విమర్శించారు.వ్యక్తిగత ప్రయోజనాలను బలపరచుకోవడం కోసం మాత్రమే జోరుగా ప్రచారాలు కొనసాగిస్తున్నారని ఎవరి గెలుపు ఎవరి ఓటమి ఎవరి భవితవ్యం ఏమిటో తేల్చేది ప్రజలేనని అలాంటి ప్రజలు ప్రలోభాలకు ఉండకుండా పైసకు లొంగకుండా మద్యానికి లొంగకుండా అసత్య ప్రచారాలకు లొంగకుండా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సహాయపడగల నాయకులను పార్టీలను బలపరుస్తూ ఎన్నుకోవాలని సూచించారు.

# తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

**అప్రమత్తం అయిన జిల్లా అధికార యంత్రాంగం**

**వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు హెచ్చరిక**

**కాకినాడ,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

మొంథా తుపాను ప్రభావంతో ఏపీవ్యాప్తంగా తీరప్రాంత జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతల ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలు మండలాల్లో ఈదురు గాలులు వీస్తున్నాయి. సాయంత్రం నుంచి గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో కెరటాల ఉద్ధృతి మరింత పెరిగింది. ఈ ప్రభావంతో ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు ధ్వంసమైంది. తుపాను ప్రభావంతో విశాఖ జిల్లాలో రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. పలు చోట్ల చెట్లు నేలకూలాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి నీరు ప్రవహిస్తోంది.ఆనందపురం-అనకాపల్లి జాతీయ రహదారిపై నీటమునిగిన సర్వీసు రోడ్డు బొబ్బిలి మండలం పారాది వద్ద వేగావతి నదిపై కాజ్‌వేపై నుంచి పారుతున్న నీరు విశాఖపట్నంలోని 13వ వార్డులో చెట్టు కూలింది. గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, కాకుమాను, ప్రత్తిపాడు, పెదినందిపాడు, తాడికొండ, తుళ్లూరు, మేడికొండూరు మండలాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 72 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. జీఎంసీ పరిధిలోని మూడు నియోజకవర్గాలను ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు పర్యవేక్షిస్తున్నారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో అధికార, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. నిజాంపట్నం హార్బర్‌లో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లద్దని అధికారులు హెచ్చరించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తు న్నాయి. నరసరావుపేట, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, గురజాల సహా పలు చోట్ల వానలు పడుతున్నాయి. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రాత్రి నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. తీరప్రాంత గ్రామాలు, పర్యాటక ప్రాంతాల్లో పోలీసులు పహారా కాస్తున్నారు.నెల్లూరు జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల భారీ, కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు పడుతున్నాయి. కృష్ణపట్నం పోర్టులో ఐదో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. నెల్లూరు తీరంలో అలలు ఎగసి పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. తుపాను కారణంగా విశాఖకు వచ్చే 16 రైళ్లు రద్దయ్యాయి. ఇండిగో, ఎయిరిండియా విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. తుపాను సహాయక చర్యల కోసం తూర్పు నౌకాదళం సన్నద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటికే కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాల్లోనూ పలుచోట్ల చిరుజల్లులు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 233 మండలాలు, 1,419 గ్రామాలు, 44 మున్సిపాలిటీలపై తుపాను ప్రభావం ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 2,194 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. 3,465 మంది గర్భిణీలు, బాలింతల సంరక్షణకు అధికారులు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపింది. 19 జిల్లాల పరిధిలోని 54 రెవెన్యూ డివిజన్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. జిల్లాల్లో కమ్యూనికేషన్ కోసం 16 శాటిలైట్ ఫోన్లు, 35 డీఎంఆర్ సెట్లు ఏర్పాటు చేశామని తెలిపింది. 11 ఎన్డీఆర్ఎఫ్ 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు పేర్కొంది.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చర్యలు

**సహాయాక చర్యలపై సీనియర్ అధికారి శశిభూషణ్ కుమార్**

**కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలన**

**విజయవాడ,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

సాంకేతిక పరిజ్ఞానంతో తుపానును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, శశిభూషణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించి, జిల్లావ్యాప్తంగా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు ఎదుర్కోవడానికి అవసరమైన జెసిబి, ట్రాక్టర్లు, యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, కీలక శాఖల సిబ్బంది తుపాను ప్రతిస్పందన చర్యలలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అన్ని వసతులతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, క్షేత్రస్థాయి యంత్రాంగమంతా సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, ఆస్తి ప్రాణ నష్టాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ఇది తీవ్ర తుపాను అని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఏర్పాట్లు, చర్యలపై తమ ఫీడ్ బ్యాక్ ఇవ్వొచ్చని చెప్పారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అవేర్ వెబ్సైట్ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తుపాను ముప్పు పొంచి ఉన్న గ్రామాల, ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని చెప్పారు. వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా కాలువల్లోని నీటిని నియంత్రిస్తున్నామని, బుడమేరుపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మంగళవారం నగరంలో భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో నగరవాసులు బయట తిరగవద్దని, దుకాణాలు మూసి ఉంచాలని సూచించారు. రైతులు పంట కోతలు కోయరాదని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్ళవద్దని సూచించారు.

# శృంగేరీ పీఠాధిపతిని కలుసుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,అక్టోబర్28(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ పర్యటనలో ఉన్న శృంగేరీ పీఠం ఆచార్య శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామిని సిఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్÷-తో కలసి శంకరమఠంలో వేంచేసి వున్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనతో వేములవాడ ఆలయ పునరుద్దరణ పనులపై చర్చించారు. సంప్రదాయ దుస్తుల్లో వెళ్లి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే సిఎంకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

**కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం**

**మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష**

**అమరావతి,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పత్తి రైతులకు శుభవార్త

**నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు**

**పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం**

**వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు**

**అమరావతి,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

# మహిళల హక్కులకు భద్రత ఎక్కడ?




**కేయూలో మహిళల హక్కులను అరించి వేస్తున్నారు.**
**అసాంఘిక శక్తుల, దురుసు పోకోడలు మహిళలను వేధిస్తున్నాయి.**
**గతంలో మహిళను కిరాతకంగా వేధించి జైలుకు పోయి వచ్చిన వ్యక్తి ఇలాంటి అగాయిత్యాలకు పాల్పడుతున్నాడు.**
**ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తున్న అసాంఘిక శక్తుల భరతం పట్టాలి.**
**కేయూలో ఎవరు సోక్కమని ఏరీకోరి చాడీలు చెప్పున్నారు.**
**మహిళలపై కమిటీలు వేసే ముందు అధికారుల చిత్తశుద్ధి పరిక్షించుకోవాలి.**
**అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునే ప్రయత్నంలో నలిగిపోతున్న సహా ఆచార్యురాలు**
**గతంలో వేసిన కమిటీలన్నీ గాలికి వదిలేశారు.**
**ఇస్తారీ పై వేసిన కమిటీ నివేదికను మాయం చేసిన బేవకూఫ్ ఏవ్వడు?**

**జై భీమ్ న్యూ స్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని తీవ్రమైన మనోవేదన చెందుతున్నారు. కొంతమంది అసాంఘిక శక్తులుగా ఏర్పడి మహిళలను టార్గెట్ చేసుకొని తీవ్రంగా వేధిస్తున్నారని క్యాంపస్ లో సుదీర్ఘమైన చర్చ కొనసాగుతుంది. మతోన్మాదాన్ని తీవ్రంగా పెంచి పోషించే ఒక అసాంఘిక శక్తి కాకతీయ విశ్వవిద్యాలయంలో మరి కొంతమంది అసాంఘిక శక్తులను తయారు చేస్తూ, ఉన్నతాధికారులు మావోల్లే అనే అహంకార భావంతో మహిళలపై చాటుమాటు చాడీలు చెబుతూ వాళ్ళు చెప్పినట్టు వినకుంటే అణిచివేత అంటే ఎలా ఉంటుందో చూపించి తీరుతుండడంతో పాటు వాళ్లపై ప్రత్యక్షంగా ఉన్నత అధికారులను ఉసిగొలుపుతూ సంబంధం లేని విషయాలలో కొత్త కమిటీలు వేయిస్తూ చిత్రహింసలు పెడుతున్నారని కాకతీయ విశ్వవిద్యాలయంలో చాలామంది మండిపడుతున్నారు. మహిళల రక్షణ కోసం పాటుపడే ఉన్నతాధికారులు ఒంటరి మహిళలను వేధిస్తున్న అరాచక శక్తులు ఆగడాలను బలపరుస్తూ సహకరించడం కోసం సున్నితమైన మహిళలపై కమిటీలు వేస్తూ, నిజాయితీని చాటుతున్నారు. పదవి విరమణ పొందిన కొంతమంది ఆచార్యులు ప్రస్తుతం కేయూలో పనిచేస్తున్న కొంతమంది దుష్టశక్తులతో దరిద్రమైన దోస్తాన్ ఏర్పాటు చేసుకొని మహిళలను ఎట్లా వేధించాలో రహస్య సమావేశాలతో కుయుక్తులు పన్నుతున్నారు. గతంలో ఇంగ్లీష్ విభాగానికి చెందిన పరీక్ష నిర్వాహణలో పాత ప్రశ్న పత్రాన్ని కొత్త పరీక్షకు ఉపయోగించి అక్రమానికి పాల్పడగా గతంలో కమిటీలు వేయబడినప్పటికీని కమిటీ వేయబడిన మహిళ అధికార బలాన్ని చూసి ఇలాంటి అసంఘశక్తులు తోక ముడిచాయి. గతంలో వాగ్దేవి కళాశాలలో ఫార్మసికి చెందిన ప్రశ్న పత్రం రెండు రోజుల ముందే లీకైందని కమిటీలు వేసి నివేదిక సిద్ధపరచిన ఆచార్య మల్లారెడ్డి, చర్యలు తీసుకోవడం మానేసి కమిటీ నివేదికను జేబులో పెట్టుకొని మర్చిపోయారు. ఇలా చెప్పుకుంటూ 100 సంఖ్యలో ఆధారాలతో కూడిన కమిటీలు వేయబడినప్పటికీ అధికారులకు అనుకూలంగా ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా అధికారులకు వ్యతిరేకంగా ఉంటున్నారని ఊహించుకుంటున్న వ్యక్తులపై క్రూరమైన కఠినత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. గతంలో హాస్టల్ డైరెక్టర్ గా పనిచేసిన ఇస్తారు అవినీతి అక్రమాలకు పాల్పడినాడని, జియాలజీ విభాగ ఆచార్యులు డేవిడ్ తో కమిటీ వేయించి విచారణ చేపట్టి నివేదిక సిద్ధపరిచి అవినీతికి పాల్పడినాడని నిర్ధారించినప్పటికీ. కమిటీ వేసి మూడు సంవత్సరాలు అవుతుండగా ఇప్పటివరకు చర్యలు చేపట్టకపోవడం ఉన్నతాధికారుల అవినీతికి అద్దం పడినట్లు కనబడుతుంది. ప్రస్తుతం కమిటీ నివేదికను పూర్తిగా మాయం చేసి కంటికి కనబడకుండా చేసి అవినీతిపరున్ని కాపాడడం కోసం అష్ట కష్టాలు పడుతున్న కేయూ అధికారులను పరిశీలిస్తుంటే అవినీతిపరులకు సహకరించడానికీ, ఎంత చక్కని అధర్మాన్ని ప్రదర్శిస్తున్నారో తెలిసిపోతుంది. ఏ విభాగంలోనైనా హెడ్, బిఓఎస్ అనువాళ్లు విద్యార్థులతో నిర్వహించే పరీక్షలకు మార్కులు, వేసుకోవడం విభాగం లోపల అంతర్గతంగా జరిగే ప్రక్రియ. సోషియాలజీ విభాగంలో గత రెండు రోజులుగా కావాలనే తప్పులు జరిగాయని ఒక అసాంఘిక శక్తి వెంటాపడి, కారు కూతల రాతలతో చెలరేగుతూ ఒంటరి మహిళపై చర్యలు తీసుకోవాలంటూ రోడ్ ఎక్కి ధర్నాలు చేపిస్తున్నాడని కేయూలో పలువురు మహిళలు దుమ్మెత్తిపోస్తున్నారు. అసాంఘిక శక్తుల ఆగడాలను కట్టడి చేయడంలో భాగంగానే ఒంటరి మహిళలను టార్గెట్ చేసి మానసిక బాధలకు పాల్పడుతున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. కేయూ ఉన్నతాధికారులు ఇకనైనా అసాంఘిక శక్తుల మాటలు వినకుండా మహిళలకు రక్షణగా నిలిచి ఆదర్శ పరులుగా కావాలని యూనివర్సిటీలోని మహిళా లోకం వేడుకుంటుంది. **- జై భీమ్ న్యూస్ కేయూ క్యాంపస్. ప్రతినిధి**

# "నూతన పాఠ్యక్రమం విద్యార్థుల ఆలోచన, సృజన, బాష పరమైన నైపుణ్యాలు పెంచే దీశగా ఉండాలి






**వరంగల్, అక్టోబర్ 28 (జై భీమ్ న్యూస్) :**

"నూతన పాఠ్యక్రమం విద్యార్థుల ఆలోచన, సృజన, బాష పరమైన నైపుణ్యాలు పెంచే దీశగా ఉండాలి" అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి అన్నరు, ఆంగ్ల విభాగ అధిపతి డాక్టర్ ఆర్.మేఘనా రావు అద్యక్షతన, ఇంగ్లీష్ విభాగ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన "డిపార్ట్ మెంటల్ కాన్ఫరెన్స్ లో" వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా విచేసి ప్రసంగించారు, ఆంగ్ల విభాగం సెమినార్ హాల్ లో అండర్ గ్రాడ్యువెట్ విద్యార్థుల కోసం రూపొందించిన కొత్త పాఠ్యపుస్తకాన్ని ఆవిష్కరించారు, కృత్రిమా మేధా యుగం లో సాఫ్ట్ స్కిల్స్ పాత్రను మరువకూడదు అన్నారు, ఆంగ్ల బాష నైపుణ్యం తో జీవితం లో ఉన్నత స్థానాలు అధిరోహించ వచ్చు అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ ప్రాక్టీసు ద్వార మాత్రమే ఆంగ్ల బాష పై భయం వెళ్ళుతుంది అన్నారు, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటి యుగం లో జీవ, జీవన నైపుణ్యాల కే ప్రధాన భూమిక అన్నారు, డాక్టర్ సుకుమారి మాట్లాడుతూ %శ్రీఐర్వఅఱఅస్త్ర%, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ టెక్నిక్స్ ద్వార మాత్రమే బాష పై పట్టు సాధ్యం అన్నారు, మరియొక పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం. నవీన్ మాట్లాడుతూ విభాగ అబివృద్ధి కి సహకరించాలి అన్నారు, విడనాడాలి అన్నారు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు పి. నిర్మల క్రెడిట్స్ గురుంచి, సిలబస్ లో వచ్చిన మార్పుల గురుంచి వివరించారు, ఈ సందర్భంగా అతిదుల చేతుల మీదు "ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్" అనే పుస్తకం ఆవిష్కరించారు, ఇందులో %శ్రీఐర్వఅఱఅస్త్ర%, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ టెక్నిక్స్ పొందుపరిచినట్టు డాక్టర్ బి.దీపా జ్యోతి వెల్లడించారు. "కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్ మాదక ద్రవ్య రహిత ప్రాంగణమని" కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ అద్యక్షతన, కళాశాల సెమినార్ హాల్ లో "సంక్షేమ శాఖ, మాదక ద్రవ్య నియంత్రణ విభాగం మరియు కె.యూ. ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్సెస్ యూనిట్ల" సంయక్త నిర్వహణ లో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ అభియాన్" 5 వ వార్షికోత్సవం "మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన" కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, సంయుక్తంగా నిర్వహించబడింది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు మరియు వాటి పరిణామాలను వివరించారు. కె.యూ. ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డా. అనితా రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన జీవన శైలిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, మాదక ద్రవ్య నియంత్రణ విభాగం డీఎస్పీ రమేశ్ కుమార్, ఎస్ఐ రవీందర్, మరియు ఎన్జిఓ అధికారి డా. ఆచార్య మాదక ద్రవ్య వ్యసనానికి సంబంధించిన చట్టాలు, నిబంధనలు మరియు వాటికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలను వివరించారు. కె.యూ. ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. రమణ, ఎన్ఎస్సెస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ. నారాయణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో అందరూ కలసి చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డా. ఆసిం ఇక్బాల్, డా. చి. రాధిక, కె. సుమలత, డా. వి. మహేందర్, సూపరింటెండెంట్ ప్రభాకర్, డా. విజయ్, కల్పనాదేవి, కుమారస్వామి, ఎన్ఎస్సెస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. డి. శిలాజా, ఎం. సౌజన్య, జిల్లా అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్సెస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని, మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే తమ ప్రతిజ్ఞను పునరుద్ఘాటించారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రచార కార్యక్రమాలు రద్దు చేసుకున్న బిఆర్ఎస్

**హైదరాబాద్,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాటి పార్టీ కార్యక్రమాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రద్దు చేశారు. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ

**పలువురు అగ్రనేతల లొంగుబాటు**
**డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు**
**పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు**
**లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి**

**హైదరాబాద్,అక్టోబర్28(జై భీమ్ న్యూస్) :**

మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మొంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకాపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# 1.27 ఎకరాల పార్క్ స్థలానికి విముక్తి

**కబ్జా చెరనుంచి విడిపించిన హైడ్రా**

**హైదరాబాద్,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

అక్రమ కట్టడాలు కూల్చేవేతే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఆ దిశగా దూసుకుపోతోంది. మంగళవారం నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణలు తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్క్ కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని గ్రహించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదల అవసరాల కోసం కేటాయించబడిన ఈ లేఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ఎ÷-లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సొంత జిల్లాకు అన్యాయం చేస్తున్న రేవంత్

**పాలమూరు-రంగారెడ్డి పై నిర్లక్ష్యం**
**జిల్లా ప్రజలు రేవంత్‌ను క్షమించరు**
**ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు**
**జాగృతి జనంబాటలో కవిత డిమాండ్**

**మహబూబ్‌నగర్,అక్టోబర్28(జై భీమ్ న్యూస్):**

సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు.
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్- ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళ్లు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన ఎంతో అవసరం

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ**







**వరంగల్ జై భీమ్ న్యూస్**

రొమ్ము క్యాన్సర్‌పై సమాజంలో సరైన అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి వి.బి. నిర్మలా గీతాంబ అన్నారు. రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వాకథాన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాన న్యాయమూర్తి, క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే దాని నివారణ సులభమవుతుంది. సరైన అవగాహన లేక చాలామంది మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారు. భయం కన్నా ప్రాణం విలువైనదని గుర్తుంచుకోవాలి. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల సహాయంతో మొదటి దశలోనే క్యాన్సర్‌ను అరికట్టవచ్చు అన్నారు. క్యాన్సర్ నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆమె సూచించారు. నిరంతర పరీక్షలు చేయించుకోవడం మనకు, మన కుటుంబానికి మనం ఇచ్చే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. సాయి కుమార్, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డా. ప్రియాంక, డా. శివకుమార్, డా. వినోద్ కుమార్, డా. విష్ణువర్ధన్ రెడ్డి, డా. తరుణ్ రెడ్డి, డా. రవీందర్ రెడ్డి, డా. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు రోడ్ నుండి హనుమకొండ చౌరస్తా వరకు ర్యాలీగావాకథాన్ నిర్వహించబడింది.

## సుప్రీం కోర్ట్ ఘటనపై నిరసనకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం మద్దతు



**వరంగల్, అక్టోబర్ 28 జై భీమ్ న్యూస్**

నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బీ.ఆర్. గవాయి పైన జరిగిన దాడికి నిరసన కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ, అక్టోబర్ 6న సుప్రీం కోర్టులో జరిగిన దాడి రాజ్యాంగంపై దాడిగా పరిగణించాలన్నారు. ఎంత ఉన్నత స్థాయిలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదిగినా, కుల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ నిరసనలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రతినిధులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నామిండ్ల కిరణ్, పులిచెరు భాస్కర్, జాయింట్ సెక్రటరీలు భూక్యా రాజు నాయక్, నరేష్, కోశాధికారి దామెర ఆనందం, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బొల్లెపాక ప్రభాకర్, జి. సేవ్య, అయిత శ్రీకాంత్, ఎస్. మహర్షి, ఎం. బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షంగా తెలంగాణ జాగృతి

**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**

**వరంగల్, అక్టోబర్ 28 జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న ఏకైక శక్తి తెలంగాణ జాగృతి మాత్రమే అని ఆ సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షాలుగా ఉన్న పార్టీలు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించాయని ఆయన విమర్శించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని, రాష్ట్ర రాజకీయాల్లో జాగృతే నిజమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని తెలిపారు. నవంబర్ 8, 9 తేదీలలో కవిత వరంగల్, హన్మకొండ జిల్లాల్లో జనం బాట కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలను, మేధావులను, రైతులను, కార్మికులను, నిరుద్యోగులను, ఉద్యమకారులను కలుసుకొని సామాజిక తెలంగాణ నిర్మాణంపై మేధోమథనం చేయనున్నారు. భవిష్యత్ రాజకీయాల్లో ప్రతినిధ్యం దక్కని కులాలను చట్టసభల్లోకి తీసుకురావడం లక్ష్యంగా తెలంగాణ జాగృతి కృషి చేస్తున్నదని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణకు రావాల్సిన విభజన హామీలపై బీజేపీ ఎంపీలు మౌనం పాటిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని ఆయన విమర్శించారు. సామాజిక తెలంగాణ సాధన కోసం కవితక్క నాయకత్వంలోని జాగృతి చేపడుతున్న జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మరిపల్లి మాధవి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు పర్లపల్లి శ్రీశైలం, ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు లొకిని రాజు, మంజుల, రాణి, జున్ను రాజు యాదవ్, రాష్ట్ర యూత్ సెక్రటరీ మల్లేష్, విద్యార్థి వరంగల్ అధ్యక్షులు సుతేజ్, మేకల వంశీ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## నవంబర్ 1న జరగబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి

**సంగంరెడ్డి పృధ్వీరాజ్ యాదవ్**



**వరంగల్, అక్టోబర్ 28 ( జై భీమ్ న్యూస్)**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడి దళితులపై జరిగిన దాడిగా భావించాల్సిన అవసరం ఉందని తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షులు సంగంరెడ్డి పృధ్వీరాజ్ యాదవ్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన పృధ్వీరాజ్ యాదవ్, సుప్రీం కోర్టు సీజేఐపై దాడి చేయడం స్వతంత్ర భారతదేశానికి మచ్చ. దేశంలో దళితులు అత్యున్నత స్థానాల్లో ఉంటే ఓర్వలేని శక్తులు పెరుగుతున్నాయి. అలాంటి శక్తులను అణచివేయాలంటే ప్రజలంతా ఐక్యంగా నిలవాలి అన్నారు. నవంబర్ 1న ఎంఆర్పిఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ, సీనియర్ నాయకులు మంద భాస్కర్ మాదిగ, వడ్డేపల్లి మధు మాదిగ, రీసెర్చ్ స్కాలర్లు సుమన్ మాదిగ, మాదాసి రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధు మాదిగ, కేయూ అధికార ప్రతినిధి రాణా ప్రతాప్ మాదిగ, తిలక్ మాదిగ, వేణు మాదిగ తదితరులు పాల్గొన్నారు. సామాజిక న్యాయం కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఇద్దరి అంగీకారంతో జరిగిన లైంగిక క్రియ.. నేరం కాదు: కర్ణాటక హైకోర్టు

**(కర్ణాటక జై భీమ్ న్యూస్)**

కర్ణాటక హైకోర్టు తాజాగా ఓ సంచలన తీర్పు ఇచ్చింది. పరస్పర సమ్మతితో జరిగే లైంగిక క్రియ నేరం కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. డేటింగ్ యాప్లో పరిచయమైన యువకుడు తనను ఓయో రూమ్కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడని ఒక మహిళ ఇటీవల ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇద్దరి అంగీకారంతో జరిగిన లైంగిక క్రియ నేరం కాదని స్పష్టం చేస్తూ, నిందితుడిపై దాఖలైన ఎఫ్ఎఆర్ను రద్దు చేయాలని ఆదేశించారు.



## బి.ఎడ్ విద్యార్థుల శిక్షణా ఉపాధ్యాయుల నియామకం

**వరంగల్ జి.సి.టి.ఇ. ప్రకటన**

**వరంగల్, అక్టోబర్ 28 జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల (జి.సి.టి.ఇ), వరంగల్‌లో బి.ఎడ్ విద్యార్థుల శిక్షణా కార్యక్రమం (ఇంటర్న్‌షిప్)లో భాగంగా శిక్షణా ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకటించారు. ఈ నియామకాలు స్వచ్ఛంద సేవా విధానంలో (హానరరీ బేసిస్) జరగనున్నాయి. ఎంపికైన వారికి నెలకు రూ.2,400 గౌరవ వేతనం చెల్లించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం సైన్స్ విభాగంలో (ఫిజిక్స్ స్పెషలైజేషన్) ఒక ఖాళీ ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఎం.ఏ./ఎం.ఎస్.సి. (ఫిజిక్స్), బి.ఎడ్ అర్హతలు కలిగి ఉండాలి. దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాలతో కలిపి ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్ కార్యాలయానికి సమర్పించవలసినది. దరఖాస్తుల స్వీకరణ తేదీలు అక్టోబర్ 28 నుండి నవంబర్ 3, 2025 వరకు, అర్హుల జాబితా నవంబర్ 6న, ఇంటర్వ్యూలు నవంబర్ 10న ఉదయం 11 గంటలకు, ఫలితాల ప్రకటన నవంబర్ 11న నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాలు**

**వరంగల్, అక్టోబర్ 27 (జై భీమ్ న్యూస్)**






నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం నిరోధంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ క్రమంలో అక్టోబర్ 23న ప్రభుత్వ పాఠశాలల్లో చిత్రలేఖనం, స్లోగన్ రైటింగ్ పోటీలు, 24న కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించబడ్డాయి.
తదనంతరం కాకతీయ ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధన అవగాహన సదస్సు జిల్లా సంక్షేమ అధికారి జయ జయంతి అధ్యక్షతన, కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రామచందర్ సహకారంతో జరిగింది. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీఎస్పీ రమేష్ కుమార్, డీఎం %డ% హెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నారాయణ, కేయూ ఈసీ సభ్యురాలు అనితా రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, కేయూ ఎస్పై రవీందర్, పాజిటివ్ స్పీకర్ డాక్టర్ ఆచార్య, ఎఫ్ఆర్వో రవికృష్ణ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తేజస్వి, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ కళ్యాణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శైలజ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, చేయూత రాజేష్ సహకరించారు.


# ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై అవగాహన




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

మంగళవారం కలెక్టరేట్‌లో విజిలెన్స్ ఎన్ఫోర్డ్డిమెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ , బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్సహించడంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం. అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం. అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. దేశ సమగ్రత, చేసే పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సంక్షేమ పథకాలను ప్రజలకందించి వాటి అమలు సక్రమంగా అమలయ్యేలా చూడడం, వాటిపై మరింత దృష్టి సారించాలన్నారు. అయితే ప్రజలకు జవాబు దారీతనంగా ఉన్నప్పుడు చేసే పనికి సార్థకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ విధుల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవినీతికి అవకాశం ఇవ్వరాదన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో ఆ వ్యవస్థకే వేరు కుళ్ళు సోకిన విధంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. అందుకు అవకాశం ఇవ్వకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్డ్డిమెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




మొంథా తుపాన్ తాజా అప్‌డేట్ గడచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో కదిలిన మొంథా తుపాన్. ప్రస్తుత స్థానం:

మచిలీపట్నం నుండి – 230 కి.మీకాకినాడ నుండి – 310 కి.మీ

విశాఖపట్నం నుండి – 370 కి.మీ తుపాన్ మరికాసేపట్లో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం.

రాత్రికి మచిలీపట్నం–కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం.రేపు కోస్తా జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం.

తీరం వెంబడి గంటకు 90–110 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీసే అవకాశం.

ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలు: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, నెల్లూరు, కోనసీమ, కాకినాడ95 ప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు రికార్డు అయ్యాయి. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలి.– ప్రఖర్ జైన్, ఎండీ – విపత్తుల నిర్వహణ సంస్థ. – (ఆంధ్రప్రదేశ్ జై భీమ్ న్యూస్)

## పీసీ అండ్ పి.ఎన్.డి.టి, ఎంటీపి చట్టాలను కచ్చితంగా పాటించాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య**




**హనుమకొండ, అక్టోబర్ 28 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని వైద్యులు పీసీ అండ్ పి.ఎన్.డి.టి (ప్రీ – కాన్సెప్షన్ అండ్ ప్రీ – నాటల్ డైగ్నోస్టిక్ టెక్నిక్యూస్ ఆక్ట్) మరియు ఎంటీపి (మెడికల్ టెర్మినేషన్ అఫ్ ప్రెగ్నన్సీ ఆక్ట్) చట్టాలను కచ్చితంగా పాటించాలన్నారు హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి అడ్వైసరీ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించిన తనిఖీలు, జారీ చేసిన నోటీసులు, లింగ నిష్పత్తి పరిస్థితిపై వివరాలు వెల్లడించారు. చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ – అన్ని అనుమతి పత్రాలు రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులను సంబంధిత వైద్యులు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. లింగ నిర్ధారణ లేదా చట్ట విరుద్ధ గర్భస్రావాలు నిర్వహిస్తున్నారని అనుమానం ఉన్నట్లయితే ఫోన్ నంబర్ 6300030940కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనిఖీలలో గుర్తించిన అనుమానాస్పద కార్యకలాపాలపై చర్చించిన ఈ సమావేశంలో, ఎంటీపి కిట్లు అమ్మే మెడికల్ షాపులు అమ్మిన మందుల వివరాలు, వాటిని ప్రిస్క్రైబ్ చేసిన వైద్యుల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆశా, ఏఎన్ఎమ్, అంగన్‌వాడీ టీచర్లు ప్రజల్లో అవగాహన కల్పించడంలో కీలకపాత్ర పోషించాలని, ఇప్పటికే ఆడబిడ్డ ఉన్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములుగా చేసుకుంటామని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాతా–శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ. మంజుల, గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మల, డాక్టర్ ఎన్. కవిత, సభ్యులు పి. రేవతి దేవి, లక్ష్యం సీఈఓ తాళ్లూరి లత, జిల్లా కోర్టు ప్రతినిధి ఏ. నాగరాజు, డాన్ బోస్కో సంస్థ ప్రతినిధులు పీ. శారద, ఈ. రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి వేముల అశోక్ రెడ్డి, ఎస్ఓ ప్రసన్న కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గూడూరు గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించిన నూతన ఎం.పి.డి.ఓ. సుజాత

**చిన్నగూడూరు అక్టోబర్ 28 (జై భీమ్ న్యూస్)**



మండల పరిధిలోని చిన్న గూడూరు గ్రామ పంచాయతీ రికార్డులను నూతన ఎం.పి.డి.ఓ.సుజాత స్వయంగా సందర్శించి పరిశీలించారు.గ్రామ పంచాయతీ పరిపాలనా రికార్డులు,పథకాల అమలు వివరాలు, ప్రజా సేవల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులైన ఎం.పి.ఓ. మేడం కూడా పాల్గొని, పంచాయతీ సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు కావాలని అధికారులు సూచించారు.

## ఎయిడ్స్ నియంత్రణలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల భాగస్వామ్యం తప్పనిసరి

**డాక్టర్ మదన్మోహన్ రావు**






**వరంగల్, 28 అక్టోబర్ (జై భీమ్ న్యూస్)**

వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో నేడు ఉమ్మడి జిల్లా వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంపై సమీక్షా సమావేశం జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో అడిషనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మదన్మోహన్ రావు, డాక్టర్ శ్యామ్, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ హిమబిందు, మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మదన్మోహన్ రావు మాట్లాడుతూ, ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని తెలిపారు. జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థలు ౧ ఐసీటీసీ, పిపిటీసీటీ, ఎ.ఆర్.టీ, ఎన్జీవోల సమన్వయంతో నెలసరి సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి మాట్లాడుతూ, డిసెంబర్ 31 నాటికి జిల్లాలో అంచనా వేయబడిన అన్ని హెచ్ఐవి కేసుల గుర్తింపును 100% పూర్తి చేయాలని, ఇప్పటివరకు 82% సాధించామని, మిగతా శాతాన్ని కూడా త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు హెచ్ఐవి పై అవగాహన కల్పిస్తూ, సస్పెక్టెడ్ కేసులకు పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ పేషెంట్లను తప్పనిసరిగా ఎ.ఆర్.టి కేంద్రాలకు రిఫర్ చేయాలని ఆమె కోరారు. హెచ్ఐవి బాధితులకు క్షయ వ్యాధి వచ్చే అవకాశం 90% వరకు ఉండే కారణంగా, ప్రతి హెచ్ఐవి కేసుకూ టీబీ పరీక్ష తప్పనిసరిగా చేయాలని సూచించారు. 13 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికి హెచ్ఐవి పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్మోహన్ రావు, డాక్టర్ శ్యామ్, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ హిమబిందు, ఎయిడ్స్ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిస్ట్రిక్ట్ సూపర్వైజర్లు రామకృష్ణ, కమలాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్

**అక్టోబర్ 30 నుండి ప్రారంభం**

**హన్మకొండ, అక్టోబర్ 28 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ ఈ నెల 30వ తేదీ నుండి 31వ తేదీ వరకు రెండు రోజులపాటు విశ్వవిద్యాలయ మైదానంలో నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ అథ్లెటిక్ మీట్‌లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని పురుషులు, మహిళా విద్యార్థులు వివిధ అథ్లెటిక్ విభాగాలలో పాల్గొననున్నారని ఆయన వెల్లడించారు. క్రీడా పోటీల విజయవంత నిర్వహణకు అవసరమైన ట్రాక్ మార్కింగ్, సెక్టార్ మార్కింగ్, క్రీడాకారుల వసతి, నీటి సదుపాయాలు, ప్రథమ చికిత్స కేంద్రం వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. కుమారస్వామి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ అథ్లెటిక్ మీట్ ద్వారా కొత్త ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

## నూతన పాఠ్యక్రమం విద్యార్థుల ఆలోచన, సృజన, బాష పరమైన నైపుణ్యాలు పెంచే దీశగా ఉండాలి

**కే.యూ వి.సి కె. ప్రతాప్ రెడ్డి**



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

ఆంగ్ల విభాగ అధిపతి డాక్టర్ ఆర్.మేఘనా రావు అధ్యక్షతన, ఇంగ్లీష్ విభాగ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన డిపార్ట్ మెంటల్ కాన్ఫరెన్స్ లో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు, ఆంగ్ల విభాగం సెమినార్ హాల్ లో అండర్ గ్రాడ్యువెట్ విద్యార్థుల కోసం రూపొందించిన కొత్త పాఠ్యపుస్తకాన్ని ఆవిష్కరించారు, కృత్రిమా మేధాయుగం లో సాఫ్ట్ స్కిల్స్ పాత్రను మరువకూడదు అన్నారు, ఆంగ్ల బాష నైపుణ్యం తో జీవితం లో ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చు అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ ప్రాక్టీసు ద్వార మాత్రమే ఆంగ్ల బాష పై భయం వెళ్ళుతుంది అన్నారు, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటి యుగం లో జీవ, జీవన నైపుణ్యాల కే ప్రధాన భూమిక అన్నారు, డాక్టర్ సుకుమారి మాట్లాడుతూ లిసనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ టెక్నిక్స్ ద్వార మాత్రమే బాష పై పట్టు సాధ్యం అన్నారు, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం. నవీన్ మాట్లాడుతూ విభాగ అబివృద్ధి కి సహకరించాలి అన్నారు, విడనాడాలి అన్నారు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు పి. నిర్మల క్రెడిట్స్ గురుంచి, సిలబస్ లో వచ్చిన మార్పుల గురుంచి వివరించారు, ఈ సందర్భంగా అతిదుల చేతుల మీదు "ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్" అనే పుస్తకం ఆవిష్కరించారు, ఇందులో లిసనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ టెక్నిక్స్ పొందుపరిచినట్టు డాక్టర్ బి.దీపా జ్యోతి వెల్లడించారు.


## చిన్నగూడూరు గ్రామంలో నూతన ఎంపీడీవో సుజాత

**చిన్న గూడూరు(జై భీమ్ న్యూస్)**

చిన్నగూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రంథాలయ భవనాన్ని నూతన ఎంపీడీవో సుజాత సందర్శించారు.గ్రామ అభివృద్ధి, రికార్డుల పరిశీలనతో పాటు గ్రంథాలయ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు,సిబ్బందితో మాట్లాడి అవసరమైన సవరణలు,మెరుగుదలలపై సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు విద్యా, సాంస్కృతిక వనరులుగా గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించిన ఆమె,పుస్తకాల పఠనం ద్వారా గ్రామ యువతలో అవగాహన పెంపొందించాలని సూచించారు. చిన్నగూడూరు గ్రామ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని ఎంపీడీవో సుజాత తెలిపారు.





# జంతు శాస్త్రంలో జలగ









**హాస్టల్ డైరెక్టర్‌గా అవినీతికి పాల్పడ్డాడు**

**విద్యార్థుల వినతి పత్రంపై అధికారుల చర్యలు ఎక్కడ**

**ఇస్తారి అసాంఘిక కార్యక్రమాల్లో అధికారుల హస్తం ఉందా !**

**అందరిపై కమిటీలు వేస్తూ చర్యలు చేపడుతున్న అధికారులు ఇస్తారని ఎందుకు ఉపేక్షిస్తున్నారు**

**ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ అధికారులపై తప్పుడు విష ప్రచారాలు చేస్తున్న ఇస్తారి**

**హాస్టల్ డైరెక్టర్‌గా ఉంటూ విద్యార్థులపై అక్రమ కేసులు బనాయింపజేసాడు**

**పలు క్రిమినల్ చీటింగ్ కేసులలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఇస్తారి**

**మహిళను వేధించి జైలుకు వెళ్లొచ్చిన ఇస్తారి**

**ఇస్తారి అవినీతిపై వేయబడ్డ కమిటీ నివేదికను ఎందుకు మాయం చేశారు**

**ఇస్తారిని పెంచి పోషిస్తున్నది ఉన్నత అధికారులేనని విమర్శలు వస్తున్నాయి : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అవినీతి అక్రమార్కులపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు అధికార కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ సహవాసం చేయడం అసమర్థ పాలనకు నిదర్శనమని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా విమర్శించారు.వ్యవస్థపై గాని వ్యక్తులపై గాని కక్షపూరిత వ్యవహార ధోరణిని ప్రదర్శించడంలో తన వ్యక్తిగత స్వభావాన్ని తన వ్యక్తిగత క్రూరత్వాన్ని ప్రదర్శిస్తున్న జంతు శాస్త్ర విభాగ అధ్యాపకుడు ఇస్తారిపై కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాలు పలుమార్లు కేయూ ఉపకులపతులకు,రిజిస్ట్రార్లకు లిఖితపూర్వక వినతి పత్రాలు ఇస్తూ కఠినమైన చర్యలు చేపట్టాలని కోరినప్పటికిని నేటి వరకు చర్యలు చేపట్టకుండా అధికారులు ఇస్తారిలాంటి అసాంఘిక శక్తిని వెనకేసుకొస్తూ పాలన అధికార పదవిలో కొనసాగిస్తుండడం విద్యార్థి సంఘాలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు.అధ్యాపకుడైయుండి మత ఉన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాడని కేయూలో ఆర్ఎస్ఎస్ శిబిరాల నిర్వహిస్తూ పలురకాల వివాదాలకు తెరలేపుతున్నాడని విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నారని తెలిపారు.హాస్టల్ డైరెక్టర్ గా కొనసాగిన సమయంలో తన అవినీతిపై తన అక్రమాలపై తన ఆగడాలపై ప్రశ్నించిన పలువురు విద్యార్థులను కేయూ ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టించి విద్యార్థులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుపడ్డాడని అట్టి కేసులు ఇప్పటికి కొనసాగుతుండగా విద్యాకోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు పోలీస్ స్టేషన్ల చుట్టూ న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ఉద్యోగ ఇంటర్వ్యూ ట్యాబ్లూర్ షీట్ను టాంపర్ చేసుకుని వేరే వ్యక్తికి రావలసిన ఉద్యోగాన్ని బలవంతంగా లాక్కొని ఉద్యోగంలో చేరిన ఇస్తారి అప్పటినుండే తన అక్రమ నేరచరిత్రను కొనసాగించినట్లుగా ఉద్యోగంలో చేరిన విధానం తెలియజేస్తుందన్నారు.ప్రభుత్వాలను నేరుగా విమర్శిస్తూ ఉద్యోగ ధర్మానికి భయంకరమైన వ్యతిరేక పనులను చేస్తున్నప్పటికిని టీచర్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద పలవిధాల చర్యలు చేపట్టాల్సిన అధికారులు గాలికి వదిలేసిన గాలిపటంలాగా, జన్నకు వదిలేసిన జంతువులాగా విచ్చలవిడిగా తిప్పుకుంటూ పలువురు మహిళలపై కమిటీలు వేయించే క్రమంలో ఇస్తారి మాటలు వింటూ వేధింపులకు పాల్పడుతున్నారని కేయూలో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.హాస్టల్ డైరెక్టర్ గా ఉన్నప్పుడు ఇస్తారి విద్యార్థులపై నేరుగా కేసులు పెట్టడం డైరెక్టర్ నియమాలకు పూర్తి విరుద్ధం అని అన్నారు.హాస్టల్ డైరెక్టర్ గా ఉంటూ లెక్కలేనన్ని సెల్ఫ్ చెక్కులు డ్రా చేయడం హాస్టల్ నియమాలకు విరుద్ధమని వాటన్నిటి లెక్కలను పరిగణలోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని విద్యార్థులు చేసిన వినతి పత్రాలను పట్టి డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల ఉసురు పోసుకున్న ఇస్తారిని ఊరికే వదలొద్దని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పలు క్రిమినల్ చీటింగ్ కేసులలో ప్రధాన నిందితుడిగా ఇస్తారికి రాష్ట్ర విశ్వవిద్యాలయాల మొత్తంలో ఎవరికీ లేని నేరచరిత్ర ఉందన్నారు.మహిళను వేధించి జైలుకు వెళ్లి వచ్చిన ఇస్తారిని ఉద్యోగంలో నుంచి తొలగించాల్సిన అధికారులు బాధ్యతను మరిచి అక్రమ పద్ధతిలో రెండు పదోన్నతులు కల్పించి చేతులు దులుపుకున్నారని తీవ్రంగా విమర్శించారు.ఎస్సీ ఎస్టీ కేసులో ప్రధాన నిందితుడిగా కొనసాగిన ఇస్తారి విశ్వవిద్యాలయంలో ఎస్సీ ఎస్టీ అన్ని వర్గాలపై విపరీతమైన కక్షపెంచుకొని తనకు ఆర్ఎస్ఎస్ వ్యవస్థ బలము ఉందంటూ సామాన్యులను చిత్రహింసలు పెట్టడాన్ని అధికారులు గమనించలేకపోతున్నారన్నారు. వేరే వాళ్లకు రావాల్సిన ఉద్యోగం లాక్కోవడం ఇస్తారి తప్ప ఎవ్వరికి సాధ్యం కాదన్నారు.అవినీతికి పాల్పడిన ఇస్తారని కఠినంగా శిక్షించాలని పలుమార్లు విద్యార్థులు సమర్పించిన వినతి పత్రాలను పరిగణలోనికి తీసుకొని చర్యలు చేపట్టాలన్నారు.ప్రస్తుతం అవన్నీ అధికారుల నిర్లక్ష్యం వల్ల చెత్తబుట్టలో మూలిగిపోతున్నాయన్నారు కొన్ని సందర్భాల్లో ఇస్తారి కొనసాగిస్తున్న అక్రమాలు ఇస్తారి కొనసాగిస్తున్న వేధింపులు ఉన్నతాధికారుల సహకారంతోనే జరుగుతున్నాయని విశ్వవిద్యాలయంలో పలు విద్యార్థి సంఘాలు పలువురు మేధావులు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అక్రమాలను పెంచి పోషిస్తున్న ఇస్తారిపై చర్యలు చేపట్టేది ఉందా లేదా అంటూ ఉన్నతాధికారులను నిలదీశారు.భూకబ్జాదారులకు వెన్నుదండుగా నిలుస్తూ వాళ్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భూపరి రక్షణ దారులను కబ్జాదారులచే బూతులు తిట్టిస్తూ వాళ్లపై చర్యలు చేపట్టకుండా నేరుగా అధికారులతో సంభాషణలు చేస్తూ వాళ్ళ ఉద్యోగాలను వాళ్ళు కబ్జా చేసిన భూములను నేరుగా కాపాడుతూ విశ్వవిద్యాలయ అధికారులకు తనంటే ఏమిటో తన అక్రమాలు ఏ విధంగా ఉంటాయో ప్రత్యక్షంగా చూపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ఉన్నత విద్యా మండలి చైర్మన్ వైస్ చైర్మన్ సెక్రటరీలపై సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలను తప్పుడు ప్రచారాలను చేస్తూ ఉద్యోగ ధర్మానికి విరుద్ధమైన పనులను అక్రమ రూపంలో కొనసాగిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు.అక్రమ ఆస్తులు సంపాదించుకున్నట్లుగా విద్యార్థులు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అవినీతిపరుడు అక్రమార్కుడైన ఇస్తారి పలుకుబడిపై విద్యార్థుల ప్రభావం ఏమాత్రం పనిచేయలేకపోతుందన్నారు.అకుట్ జనరల్ సెక్రెటరీగా ఉంటూ కేయూ అధికారులైన వీసీ రిజిస్ట్రార్లపై తప్పుడు వ్యాసాలు రాస్తూ ఉద్యోగ ధర్మానికి పూర్తి విరుద్ధమైన కార్యక్రమాలు చేపట్టినప్పటికిని నేటికీ చర్యలు తీసుకోకపోవడంలో విశ్వవిద్యాలయ అధికారుల అలసత్వం, అధికారుల సహకారం మెండుగా కనబడుతుందన్నారు.తనకు పదోన్నతి కల్పించడం లేదంటూ ఒక్కసారిగా కోపం పెంచుకొని అప్పటి రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డిపై మహానగరం పత్రికలో తప్పుడు వ్యాసం రాసి ఇబ్బందికి గురిచేసి రిజిస్ట్రార్ పై ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు ఇప్పిస్తూ బెదిరింపులకు గురిచేసి పదోన్నతి పొందుకున్నాడనే ఆధారాలను అధికారులే పత్రికా ముఖంగా వెల్లడించాలన్నారు.సోషల్ మీడియా, వేదికగా ఒకటి రెండు అనుగుణమైన పత్రికలలో విష ప్రచారాలు చేస్తూ ఉద్యోగ ధర్మాన్ని బొంద పెడుతున్నాడన్నారు.సమయమంతా వీసీ రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరగడానికి కేటాయిస్తూ తనకు నచ్చని వాళ్లపై అధికారులకు కొండంగి జాడీలు చెప్తూ విపరీతంగా వేధించడాన్ని విశ్వవిద్యాలయంలో ఎవ్వరు జీర్ణించుకోలేకపోతున్నారని దానిని పూర్తిగా ఖండించాల్సిన అవసరం, నియంత్రించాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు.కేయూలో ఉన్నతాధికారులకు నచ్చినంత మాత్రాన వ్యక్తిగత ఆధారాలు వ్యక్తిగత స్వభావం ఉద్యోగం పొందుకున్న చరిత్ర అక్రమాలకు పాల్పడ్డ చరిత్ర నేరాలు చేసిన చరిత్ర క్రిమినల్ కేసుల చరిత్ర చీటింగ్ కేసుల చరిత్ర విద్యార్థులను జలగలాగా రక్తం తాగే విధమైనటువంటి చరిత్ర ఎక్కడ పోదన్నది ఇటు అధికారులు అటు విశ్వవిద్యాలయం,ప్రభుత్వ పెద్దలు ఎవరు మర్చిపోకూడదన్నారు.అధ్యాపకుడైయుండి మహిళను వేధించిన కేసులో నేరుగా జైలుకెళ్ళి వచ్చినప్పుడు కనీసం చర్యలు తీసుకోకపోవడంలో కేయూ అధికారులు లాలూచీపనట్లుగా ఉందన్నారు.అక్రమంగా పదోన్నతి కల్పించినప్పుడు కూడా అధికారులు లాలూచీకి పడినట్లు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.విశ్వవిద్యాలయంలో చీమచిటుక్కుమన్న కమిటీలు వేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న అధికారులు కండ్ల ముందే నేర చరిత్ర కలిగిన క్రిమినల్ చరిత్ర కలిగిన చీటింగ్ చరిత్ర కలిగిన అధ్యాపకుడు గంటల తరబడి వీసీ రిజిస్ట్రార్ల అనుమతులు లేకుండా నేరుగా తలుపులను నెట్టుకుంటూ కార్యాలయంలోనికి చచ్చుకొని వస్తూ గంటల సమయాన్ని గడుపుతూ విశ్వవిద్యాలయంపై తన కసిని కక్షను నాశనం చేయాలనే కుట్రను బలపరుచుకుంటుండడం విద్యార్థి సంఘాలు ఏమాత్రం సహించడం లేదన్నారు.కేయూ ఉన్నత అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి నేరచరిత్ర కలిగిన వ్యక్తిని కార్యాలయం చుట్టూ గంటల తరబడి తిప్పుకోకూడదని ఇకనైనా అలాంటి పద్ధతులు మానండి అంటూ విద్యార సంఘాలు హెచ్చరిస్తున్నాయన్నారు.విశ్వవిద్యాలయంలో ఎక్కడ చూసినా ఇస్తారి ఇలాంటి అసాంఘిక శక్తిని అధికారులు పెంచి పోషిస్తూ సామాన్యుల పైకి ఉసిగొలుపుతున్నారని పెద్ద ఎత్తున చర్చ జరగడాన్ని ఇకనైనా అధికారులు పసిగట్టి విశ్వవిద్యాలయ అధికార కార్యాలయం సంబంధించిన నియమాలను తూచ తప్పకుండా పాటించాలని హెచ్చరించారు.లేదంటే రానున్న కాలంలో ఇస్తారిఅవినీతి అక్రమ క్రిమినల్ నేర చరిత్రలపై పోరాటం చేయడానికి ఎక్కడ వెనుకాడ భూమని దానివల్ల విశ్వవిద్యాలయాన్ని కాపాడడానికి అధికారులను సైతం ఎదిరించడానికి విద్యార్థి సంఘాలకు రక్షణ కల్పించడానికి విశ్వవిద్యాలయాన్ని కాపాడడానికి గతంలో మాదిరిగానే నేడు కూడా కట్టుబడి ఉంటామని గుర్తు చేశారు.దినదినం అధికారుల బలం చూసుకొని విద్యార్థులను అధ్యాపకులను విశ్వవిద్యాలయంలో తనకు పడని వ్యక్తులను జలగల రక్తం తాగుతున్నట్లుగా ప్రవర్తిస్తున్న ఇలాంటి కొంతమంది అసాంఘిక శక్తులను విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు తక్షణమే కంట్రోల్ చేయాలని లేదంటే విశ్వవిద్యాలయ పరువు ప్రతిష్ట లకు తీవ్రస్థాయిలో భంగం కలిగే ఆస్కారం ఉందన్నారు.అధికారులు మేల్కొని ఆదర్శవంతులు అవుతారా అక్రమార్కుని అసాంఘిక శక్తుల్ని పెంచి పోషిస్తూ విశ్వవిద్యాలయ పరుగును ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీస్తారా వేచి చూడాలన్నారు.

## కే.యూ క్యాంపస్ మాదక ద్రవ్య రహిత ప్రాంగణం. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం

జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :




కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ అధ్యక్షతన, కళాశాల సెమినార్ హాల్ లో "సంక్షేమ శాఖ, మాదక ద్రవ్య నియంత్రణ విభాగం మరియు కె.యూ. ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్సెస్ యూనిట్ల" సంయుక్త నిర్వహణ లో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ అభియాన్" 5 వ వార్షికోత్సవం "మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన" కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, సంయుక్తంగా నిర్వహించబడింది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు, వాటి పరిణామాలను వివరించారు. కె.యూ.ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డా. అనితా రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన జీవన శైలిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, మాదక ద్రవ్య నియంత్రణ విభాగం డీఎస్పీ రమేశ్ కుమార్, ఎస్ఐ రవీందర్, ఎన్జిఓ అధికారి డా. ఆచార్య మాదక ద్రవ్య వ్యసనానికి సంబంధించిన చట్టాలు, నిబంధనలు, వాటికి సంబంధించిన చట్టపరమైన పరిణామాలను వివరించారు. కె.యూ. ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. రమణ, ఎన్ఎస్సెస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ. నారాయణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో అందరూ కలసి చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డా. ఆసిం ఇక్బాల్, డా. సి హెచ్.రాధిక, కె. సుమలత, డా. వి. మహేందర్, సూపరింటెండెంట్ ప్రభాకర్, డా. విజయ్, కల్పనాదేవి, కుమారస్వామి, ఎన్ఎస్సెస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. డి. శిలాజా, ఎం. సౌజన్య, జిల్లా అధికారులు, అధ్యాపకులు, ఎన్ఎస్సెస్ వాలంటీర్లు, విద్యార్థులు చురుకుగా పాల్గొని, మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే తమ ప్రతిజ్ఞను పునరుద్ఘాటించారు.

## ప్రి.రిపబ్లిక్ డే నేషనల్ క్యాంపుకు ఎంపికైన పింగిళి కళాశాల విద్యార్థిని




జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి ) హనుమకొండలో బీ.కాం (సి ఏ ) తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి యం.డి. సన ఎన్ఎస్ఎస్ యూనిట్ - 2 నుండి గుజరాత్ లోని పఠాన్ లో జరుగుతున్న ప్రి రిపబ్లిక్ డే నేషనల్ క్యాంపు కు కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ నుండి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని పింగిళి ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ క్యాంపు ఈ నెల 31 నుండి నవంబర్ 9 వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రీ రిపబ్లిక్ డే నేషనల్ క్యాంప్ ఎంపికైన ఎండి సనాకు అభినందనలు తెలుపుతూ కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి కళాశాలలోని ప్రతి విద్యార్థిని సనా ను ఆదర్శంగా తీసుకొని సేవా దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం అరుణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామా. రత్నమాల, ఈ. కవిత, డా. వి.మమత, అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

## ఎం.జె.పి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**పాఠశాలలో వసతులను గురించి ఆరా తీసిన కలెక్టర్**

జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రి రిపబ్లిక్ డే నేషనల్ క్యాంపుకు ఎంపికైన పింగిళి కళాశాల విద్యార్థిని ఎం.డి. సనా

హన్మకొండ, అక్టోబర్ 28 (జై భీమ్ న్యూస్):

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండకు గర్వకారణంగా నిలిచే విధంగా ఆ కళాశాల బీ.కాం (సి.ఏ.) తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎం.డి. సనా ప్రి రిపబ్లిక్ డే నేషనల్ క్యాంపుకు ఎంపికైంది. ఈ క్యాంపు గుజరాత్ రాష్ట్రంలోని పఠాన్‌లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 9 వరకు జరగనుంది. సనా కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ తరఫున ఎన్ఎస్ఎస్ యూనిట్%-%2 నుండి ఎంపిక కావడం కళాశాలకి ప్రతిష్ఠాత్మక ఘనతగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ ప్రి రిపబ్లిక్ డే క్యాంప్‌లో పాల్గొనడం విద్యార్థి జీవితంలో గొప్ప సాధన. సనా వంటి విద్యార్థులు కళాశాలకి ప్రేరణగా నిలుస్తారు. ప్రతి విద్యార్థి సేవా దృక్పథంతో ముందుకు సాగాలి అన్నారు. అలాగే, వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామా రత్నమాల, ఈ. కవిత, డా. వి. మమత సనా విజయంపై అభినందనలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సనా విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె దేశస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం అధికారులు అలెర్ట్‌గా ఉండాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి. సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు ఎన్.డి ఆర్.ఎఫ్ అధికారుల తో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం కారణంగా ఖరీఫ్ సీజన్ లో తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవదని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా తర్పాలిన్ తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాం టాం వేయించాలని, అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు,ఏ మేరకు వేశారో కూడా మండల్ అగ్రికల్చర్ అధికారుల నివేదికలు తయారు చేయాలన్నారు.తద్వారా వాటి ఆధారంగా పిపిసి సెంటర్లకి వరి ధాన్యం, జొన్న,మొక్కజొన్న, కాటన్ ఏ మేరకు , ఏ,ఏ పి.పి.సి సెంటర్లకు రావచ్చు అనేది ముందస్తు ప్రణాళికలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నివేదికలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలియజేయాలని, అదేవిధంగా పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ఏ.పి.పి సెంటర్లకు ఎక్కువ మొత్తం ధాన్యం కొనుగోలు కు ఏ, ఏ మండలాల నుండి రావచ్చు, ముందస్తు వరి కోతలు వచ్చే మండలాలకు గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కువ ధాన్యం వచ్చే పి.పి.సి సెంటర్లను గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలన్నారు.పిపిసి సెంటర్లు రోడ్లకు ఇరువైపులా ఉండకూడదని రైతులకు రవాణా సౌకర్యం ఉండే ప్రాంతాలలో పి పి సి సెంటర్లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఖరీఫ్ సీజన్ కి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా తో ప్రణాళికల కు అనుకూలంగా పిపిసి సెంటర్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం పిపి సెంటర్లు 257 కాగా ఐకెపి సెంటర్లు 105 పిఎసిఎస్ 142 ఏపీ సీఎల్ 9, మెప్మా ఒకటి గా ఉన్నాయని ఈ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన తోపాటు ప్యాడి క్లీనర్స్, బాడీ మాయిచ్చర్ మిషన్స్ , టార్పాలిన్స్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, పిపి సెంటర్లలో ముందస్తు వైద్య సౌకర్యాల నిమిత్తం ఆశ వర్కర్ తో పాటు ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. డి.సి.ఎస్.ఓ కార్యాలయంలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ 7995050785 ద్వారా రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు.జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అలర్ట్ గా ఉందని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి సంఘటన జరగకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఆర్టీసీ మరియు స్కూల్ పిల్లల విషయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియపరుస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మండలాల తహసిల్దార్ల, మరియు మండల అగ్రికల్చర్ అధికారుల, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,రైతులకు ఎలాంటి పంట నష్టం,ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, డి ఎం మార్క్ఫెడ్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి,డి యం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్: నవంబర్ 1 నుంచి ఆధార్ రూల్స్ మారుతున్నాయి! ఇకపై ఇంటినుంచే ఆ పని చేయొచ్చు




(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

ఆధార్ సంస్థ UIDAI నవంబర్ 1 నుంచి కొన్ని కొత్త రూల్స్ అమలు చేయనుంది. ఇందులో భాగంగా ఇంటి నుంచే ఆధార్ కార్డుకు సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ సెంటర్ల వద్ద క్యూలో నిల్చొనే పని లేకుండా అప్‌డేటింగ్ ప్రాసెస్ ఇప్పుడు సింపుల్ అయింది. మీ పేరు, చిరునామా, పుట్టిన తేదీ లేదా మొబైల్ నంబర్.. ఇలా ప్రతిదీ ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. దీంతోపాటు మరికొన్ని రూల్స్ కూడా మారబోతున్నాయి. అవేంటంటే..

**గవర్నమెంట్ ఐడీ ఉపయోగించి..**

ఆధార్ లో ఏవైనా కరెక్షన్స్ చేసుకోవాలంటే.. దానికోసం మీరు ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లాల్సి ఉండేది. ఇప్పుడు, మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. కార్డుదారులు తమ వివరాలు మార్చుకోవడం కోసం ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఉపయోగించాల్సి ఉంటుంది. పాన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం వంటి అధికారిక ప్రభుత్వ పత్రాలు సాయంతో మీరు మీ ఆధార్ వివరాలను అప్ డేట్ చేసుకోవచ్చు. అలాగే అప్ డేట్ ఛార్జీలు కూడా కొన్ని మారాయి.

**పేరు, చిరునామా లేదా మొబైల్ నంబర్ అప్ డేట్ కి రూ. 75**

వేలిముద్రలు, ఐరిస్ స్కాన్ లేదా ఫొటో అప్ డేట్ కి రూ. 125.5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు, 15 నుండి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్ డేట్ ఉచితం. ఆధార్ రీప్రింట్ అభ్యర్థనలకు రూ. 40 ఆధార్ పాన్ లింక్ నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ తమ పాన్ కార్డుని ఆధార్ కార్డుతో లింక్ చేయాలి. ఈ ప్రాసెస్ డిసెంబర్ 31, 2025 కల్లా పూర్తి చేయాలి. ఒకవేళ లింక్ చేయకపోతే జనవరి 1, 2026 నుండి పాన్ కార్డ్ చెల్లదు. ఈజీ కేవైసీ నవంబర్ 1 నుంచి కేవైసీ ప్రాసెస్ చాలా ఈజీ అవ్వనుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు కెవైసీ చేయడానికి ఇక నుంచి ఆధార్ నెంబర్ సరిపోతుంది. ఆధార్ నెంబర్ ఉపయోగించి ఓటీపీ ద్వారా ధృవీకరించి కెవైసీ పూర్తి చేయొచ్చు. అలాగే వీడియో కన్ఫర్మేషన్ లేదా ఫేస్ టు ఫేస్ వెరిఫికేషన్ ద్వారా కూడా కేవైసీ పూర్తి చేయొచ్చు.

## నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణల తొలగించిన హైడ్రా

**హస్తినాపురంలో కబ్జాల చెర వీడిన 1.27 ఎకరాల పార్కు**




**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

చందానగర్ సర్కిల్లో 500 గజాల ప్రజావసరాల స్థలానికి విముక్తి.నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కు కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదలకు ఉద్దేశించిన లే ఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ఆ లేఔట్‌లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ప్లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఆక్రమణలు తొలగించి హైడ్రా వారు ఫెన్సింగ్ వేశారు.

## హసన్‌పర్తి మండలంలో ఐకేపీ పీపీసీ మార్కెట్ సెంటర్ల ప్రారంభం

**నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఏపీఎం నారాయణ పిలుపు**

**హసన్‌పర్తి, అక్టోబర్ 28 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి, పెంబర్తి గ్రామాల్లో ఐకేపీ పీపీసీ (ఐకేపీ పీపీసిలు) మార్కెట్ సెంటర్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ రైతులకు సౌకర్యవంతమైన పంట విక్రయ వేదికలను అందించడంతో పాటు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతం లక్ష్యంగా ఈ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమానికి మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ అధికారి అనురాధ, ఏపీఎం నారాయణ, ఏఈఓలు సుమన్, శైలజలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం నారాయణ మాట్లాడుతూ రైతులు తమ పంటలను విక్రయించే సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి అని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఒక్కో బస్తాకు ?41 మాత్రమే ఇవ్వబడుతుందని, పంట తేమ శాతం తగ్గించి, శుభ్రపరిచిన తరువాతే సెంటర్లకు తేవాలని సూచించారు. నాణ్యమైన ధాన్యానికి మాత్రమే సరైన ధర లభిస్తుంది. ప్రతి రైతు నాణ్యతపై దృష్టి పెట్టాలి అని ఆయన పేర్కొన్నారు. అలాగే రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకముందు దానిని శుభ్రపరచి తాలూ చెత్త లేకుండా చూడాలి అని సూచించారు. పంట విక్రయానికి ముందు రైతులు కొనుగోలు కేంద్రాల్లో ముందస్తుగా నమోదు చేసుకోవాలి, దళారుల ద్వారా తక్కువ ధరకు పంట అమ్మకూడదు అని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ు తూకాలు, పట్టాలు తదితర సౌకర్యాలు ు పూర్తిగా అందుబాటులో ఉంచబడ్డాయని ఆయన తెలిపారు. తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు నేరుగా మార్కెట్ సెంటర్ల ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించడం ద్వారా మధ్యవర్తుల దోపిడీ నుండి తప్పించుకోవచ్చని అన్నారు. పంటల తేమ శాతం, నిల్వ, ప్యాకేజింగ్ వంటి అంశాలపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను అనుసరించి ఉత్పత్తి పెంపుదలతో పాటు నిల్వ విధానాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే మహిళా సంఘాల (విలేజ్ ఆర్గనైజేషన్స్ – విఓలు) ఆధ్వర్యంలో ఈ మార్కెట్ సెంటర్లు నడపడం అభినందనీయమని నారాయణ గారు అన్నారు. గ్రామీణ మహిళలు మార్కెట్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని ఆర్థికంగా స్వావలంబులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీలు నరహరి, పద్మ, ఎంఎస్ కార్యదర్శి అనిత, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, వీఓ ఓబీలు, కమిటీ సభ్యులు, వీఓఏలు, అలాగే పెంబర్తి వీఓ మహిళా సభ్యులు ముంజ శిరీష, ముంజ రాధిక, ఆకుల విజయ, ఆకుల రజిత, బుర్ర ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.



## పదేళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యం

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్/ జూబ్లీహిల్స్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఈ రోజు బోరబండ డివిజన్ లో మీడియా సమావేశం నిర్వహించిన ఉప ఎన్నికల ఇంచార్జ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి . ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తుంది.పదేళ్లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం. హేళన చేశారు.గతంలో పీజేఆర్ కాంగ్రెస్ హయాంలో జరిగిన పనులు మాత్రమే కనిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచిన ఓడినా ప్రజల్లో ఉన్నారు.ప్రజా సేవను విస్మరించకుండా ప్రజల మధ్యలో ఉన్న వ్యక్తి నవీన్ యాదవ్, ని బిఆర్ఎస్ వాళ్ళు రౌడీ అనడం దొంగే దొంగ అన్నట్టు ఉంటుంది.అని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చి వైట్ కలర్ రౌడీజన్ని పెంచి పోషించింది బిఆర్ఎస్ నేతలే. పదేళ్లలో మీరు చేయని అభివృద్ధి సంక్షేమం రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. ఈ రోజు బోరబండ డివిజన్ లో ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అందని ఇళ్ళు లేదు.అని అన్నారు. అభివృద్ధి విరోధులుగా ఉండే బి. ఆర్.ఎస్ నేతలు ఉప ఎన్నికల్లో అభివృద్ధి గురించి మాట్లాడటడం హాస్యాస్పదం...ఎంత సేపు మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టించే తత్వం బిఆర్ఎస్,బీజేపీ పార్టీలది,అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న చిన్న గిఫ్ట్ లతో ప్రజలను, మభ్యపెట్టాలని చూస్తున్నారు. గతంలో ఇచ్చిన ప్రతి పథకం సొంత కుటుంబ సభ్యులకే ఇచ్చుకుని ప్రజా ధనాన్ని వృధా చేశారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందేలా అధికార యంత్రాంగంతో కలిసీ నడుస్తుంది.ప్రతి పక్షంలో ఉన్న మీరే స్థాయిని మరిచి మాట్లాడితే అన్ని ఉండి కూడా అణుకువతో ఉంటున్నామంటే అది మా చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించాలి, ప్రజలకు మనం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ ఓటు అడగాలి అన్నారు. బాకీ కార్డు లతో ప్రజల వద్దకు వెళ్తున్న కేటీఆర్, హరీష్ రావు లను పదేళ్లలో విస్మరించిన హామీలను అడిగాలి,అని అన్నారు.మేము ప్రజలకు బాకీ ఉన్నాం. రానున్న రోజుల్లో ప్రతి హామీ నెరవేర్చుతాం అని అన్నారు. మీరు విస్మరించిన హామీలను ధోక మాటలను ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివరించాలి.బోరబండ , జూబ్లీహిల్స్ ప్రజలకు వివేకంతో ఆలోచించి ప్రజా ప్రభుత్వ అభ్యర్థి నవీన్ యాదవ్ ని పట్టం కట్టాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు.



## పోలీస్ అమరవీరుల స్మారకార్థం పరకాలలో రక్తదానం శిబిరం

**జై భీమ్ న్యూస్ (పరకాల)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల డివిజన్ పోలీసులు స్థానిక కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పరకాల ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ మంగళవారం ఈ శిబిరాన్ని ప్రారంభించారు. డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారులు స్వచ్ఛందంగా శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరంలో ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్, శాయంపేట సిఐ రంజిత్ తో పాటు డివిజన్ కు చెందిన ఎస్.ఐ లు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# ఉప్పెన లెవల్లో డ్యూడ్ విజయం



మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ కొత్త దర్శకులకు దన్నుగా నిలుస్తారనే విషయం మరోసారి రుజువైంది. అప్పట్లో వైష్ణవ్ తేజ్ , కృతిశెట్టిని హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'ఉప్పెన' సినిమాను నిర్మించింది. ఆ మూవీతో బుచ్చిబాబు సానా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కొత్త వాళ్ళతో తీసిన 'ఉప్పెన' సినిమా ఘన విజయాన్ని సాధించింది. ఏకంగా వంద కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. సింగిల్ లాంగ్వేజ్ లోనే ఆ సినిమా ఆ రికార్డ్ ను సాధించడం విశేషం. ఓ కొత్త హీరో, హీరోయిన్ల సినిమా ఆ స్థాయి వసూళ్ళను గతంలో ఎప్పుడూ చేయలేదు. అయితే దానిని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థే ఇప్పుడు అదే రికార్డ్ ను రిపీట్ చేసింది. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ 'డ్యూడ్' మూవీని నిర్మించింది. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమాతో కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు. గతంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు 'డ్యూడ్' సైతం చక్కని విజయాన్ని అందుకుని అతనికి హ్యాట్రిక్ ను అందించింది. ఈ సినిమా ఇంతవరకూ వంద కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సైతం హర్షం వ్యక్తం చేసింది. 'ఉప్పెన' తర్వాత నూతన దర్శకుడితో తాము తీసిన 'డ్యూడ్' సైతం వందకోట్ల గ్రాస్ వసూలు చేయడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లోనూ కొత్త దర్శకులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తామని తెలిపింది.



# ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం

**మీకేమి అనిపిస్తుందో అదే నిజం..**

**ఎప్పుడు చెప్పలో అప్పడే చెబుతానంటూ రిప్లై**

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.

# అడవిశేష్ డెకాయిట్ ఉగాదికి రిలీజ్





అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె

స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# రామాయణ పారితోషికం క్యాన్సర్ బాలలకు విరాళం

**పెద్ద మనసు చాటుకున్న వివేక్ ఒబెరాయ్**

బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ తన గొప్పమనసుతో మరోసారి వార్తల్లో నిలిచారు. అగ్ర దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం సినిమాలో రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో కథానాయకుడిగా నటిస్తుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటించబోతుంది. రావణుడిగా యష్ నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబేరాయ్ విభిషణుడి పాత్రలో నటించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ పాత్రకు సంబంధించిన పారితోషికంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు వివేక్. 'రామాయణం' సినిమాకు తాను అందుకునే పూర్తి పారితోషికాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వివేక్ ప్రకటించారు. తన జీవితంలో ఏది చేసినా పూర్తి ప్రేమతోనే చేస్తానని చెప్పిన వివేక్ తన పారితోషికాన్ని క్యాన్సర్‌తో పోరాడుతున్న పిల్లల సహాయార్థం విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రాకు నేను స్పష్టంగా చెప్పాను ఈ సినిమాకు 'నాకు ఒక పైసా కూడా వద్దు'. నేను బలంగా నమ్మే ఒక మంచి కారణం కోసం ముఖ్యంగా క్యాన్సర్ పిల్లల వైద్యం కోసం ఈ మొత్తాన్ని వినియోగించాలనుకుంటున్నాను అని వివేక్ ఒబెరాయ్ వెల్లడించారు.



# ఖైదీ మూవీకి 42 ఏళ్లు

అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ' . 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది. తెలుగు సినిమా చరిత్రలో మార్పు తీసుకువచ్చిన పేరు 'ఖైదీ అని పేర్కొంది. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో చిరు సరసన మాధవి నటించింది. మిగతా పాత్రల్లో రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, రంగనాథ్, సంగీత తదితరులు నటించారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM